నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
7 నవంబర్ 2025


# అవినీతి నిరోధక శాఖకి పట్టుబడిన అధికారి

- లంచం కారణం -రైతు బీమా పథకం అమలు
- పట్టుబడిన సంస్థ- అవినీతి నిర ఏసీబీ వలలో నీలికుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపల్లి సందీప్



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహులు పేట (బి. ఆర్. నాయక్) నవంబర్ 6 :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) గాడిపల్లి సందీప్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కాడు.సమాచారం ప్రకారం, నీలికుర్తి గ్రామానికి చెందిన ఒక రైతు తన పేరుమీద రైతు బీమా పథకం వర్తింపచేయమని గాడిపల్లి సందీప్‌ను అభ్యర్థించాడు. అయితే, తన విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత ఉన్నా, సందీప్ పథకం అమలుకై పది వేల రూపాయల లంచం కోరినట్లు తెలిసింది.రైతు దీనిని సీరియస్‌గా తీసుకుని అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అధికారులు పన్నిన ఉచ్చు పన్నులో భాగంగా గురువారం నాడు లంచం మొత్తాన్ని ఇవ్వడానికి రైతు సిద్ధమయ్యాడు. అనుకున్న సమయానికి రైతు అందజేసిన డబ్బు స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి గాడిపల్లి సందీప్‌ను రంగే చెయ్యి పట్టుకున్నారు. దీంతో అక్కడ ఉన్న రైతులు, గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే ఏసీబీ బృందం అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించింది. అధికారులు లంచం రూపంలో స్వీకరించిన నోట్లను రసాయన పరీక్షలు చేయగా పాజిటివ్‌గా తేలాయి.ఏసీబీ అధికారులు తెలిపిన ప్రకారం, "పదివేల రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడిన వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపల్లి సందీప్‌పై అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయబడింది. దర్యాప్తు కొనసాగుతుంది" అని తెలిపారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "రైతులకు అందించాల్సిన పథకాలను సొంత ప్రయోజనాల కోసం అడ్డుకుంటూ లంచాలు తీసుకోవడం సిగ్గుచేటు. ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘటనతో మరిపెడ మండలంలోని ఇతర అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. రైతు బీమా, పంట బీమా వంటి పథకాల అమలులో అవినీతి నడుస్తుందన్న అనుమానాలపై రైతు సంఘాలు కూడా స్పందించాయి.

# సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన

- అప్రమత్తంగా ఉండాలన్న పోలీసుల సూచన
- ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకున్న అధికారులు
- జాగ్రత్తలపై చైతన్యం ప్రజల్లో రావాలని పిలుపు




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు..సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.

### మార్నింగ్ వాకర్లతో చర్చించిన పోలీసులు

ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను పోలీసులు కలుసుకుని సైబర్ మోసాల నుంచి రక్షించుకోవడానికి పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. 'ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్స్ పేరుతో ప్రజల వ్యక్తిగత వివరాలు దొంగిలించి ఖాతాల్లోనుంచి డబ్బు లాగుతున్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి'అని అధికారులు వివరించారు.

### ప్రజలకు జాగ్రత్త సూచనలు

పోలీసులు ప్రజలకు ఈవిధంగా పలు సూచనలు చేశారు..అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయకూడదు. బ్యాంక్ వివరాలు, OTP, ఆధార్, పాన్ వంటి సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు. ఆన్‌లైన్ షాపింగ్ లేదా ట్రేడింగ్ చేసేప్పుడు అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్‌లను మాత్రమే ఉపయోగించాలి.ఏదైనా అనుమానం కలిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.

### అవగాహనతోనే భద్రత

అదే విధంగా జిల్లా పోలీసులు మరింతగా మాట్లాడుతూ 'ప్రజల్లో చైతన్యం పెరిగితేనే సైబర్ నేరాలను అరికట్టవచ్చు. భద్రత మన చేతుల్లోనే ఉంటుంది. జాగ్రత్తగా ఉంటే మోసపోవాల్సిన అవసరం ఉండద'ని స్పష్టం చేశారు.సాంకేతిక యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ జాగ్రత్తలను అలవాటు చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ప్రాణాలను హరిస్తున్న కల్తీకల్లు -పట్టించుకోని అధికారులు

- నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్..



**నేటి సాక్షి ,నారాయణపేట, నవంబర్ 6 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మరికల్ మండలాల్లో గ్రామ గ్రామాన కల్తీకల్లు జోరుగా కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ఆరోపించారు. గురువారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ కల్లు తయారీలో మరికల్ అడ్డగా మారిందన్నారు. మరికల్ మండల కేంద్రంలోని మాదరం వెళ్లే రహదారిలో కల్తీకల్లు జోరుగా తయారు చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఈ సంవత్సరంలో ఏ ఒక్కరోజు కూడా కల్తీకల్లు పై ఎక్సైజ్ శాఖ అధికారులు పరిశీలించిన దాఖలు లేవని ఆయన ఆరోపించారు. కల్తికలు సేవించి వృద్ధులు మోకాళ్ళ నొప్పులతో ఇబ్బందుల గురవుతున్న అధికారులు చూసి చూడనట్లు వారిస్తున్నారు. ధన్వాడ మండలంలో అదేవిధంగా మరికల్ మండలంలో కల్తీకల్లు నివారించకపోతే నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కల్తీకల్లు జోరుగా కొనసాగుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా ధన్వాడ మరికల్ మండలాల్లో బెల్ట్ షాపులు విచ్చలివిడిగా కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కల్తీకల్లుతో అమాయకుల ప్రాణాలను హరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ధన్వాడ మరికల్ మండలాల్లోని వివిధ గ్రామాలలో మద్యం జోరుగా కొనసాగుతుందన్నారు. రాయచూర్ కి చెందిన ఒక వ్యక్తి పేట జిల్లా వ్యాప్తంగా కల్లు దుకాణాలను కొనసాగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాలలో చిన్న వయసులోనే కల్లుకు బానిసలు అవుతున్నారని ఆయన ఆరోపించారు. కల్తీకల్లు నివారించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కల్తీకల్లు నివారించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# మజారా గ్రామాలు అబివృద్ధి శూన్యం అధికారుల నిర్లక్ష్యం

- ఎం . రమేష్ బాబు సీపిఐ.. జిల్లా కార్యవర్గ సభ్యులు...



**నేటి సాక్షి:జూపాడుబంగ్లా 06 నవంబర్ :** జూపాడు బంగ్లా మండలం పారుమంచాల మజార సిద్దేశ్వరం, గ్రామంలో ఒక్క వీధిలో కూడా సిసి రోడ్లు లేవని వీధిలైట్లు పాడైపోయాయని పట్టించుకునే నాధుడే లేడని, సంవత్సరం నుండి ఈ గ్రామాన్ని సందర్శించిన అధికారి ఒక్కరూ కూడా లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం తెలుస్తుందని తక్షణమే ఈ సిద్దేశ్వరం, చాబోల్ గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో నిరాహారదీక్ష చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు.. గురువారం మండలంలోని సిద్దేశ్వరం చాబోలు గ్రామాలను వారు సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయాలు ఏర్పడిన నాటి నుండి ఇంతవరకు ఏ ఒక్క అధికారి మజారా గ్రామాల్లో పర్యటించిన పరిస్థితి లేదని ప్రజా సమస్యలు గాలికి వదిలేసారని రోడ్లు బురదమయంతో వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో భయం తో ప్రజలు బిక్కు బిక్కు మని నివసిస్తున్నారని అధికారులకు కనపడడం లేదా అని వారు ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి నుండి మండల అధికారుల వరకు మజారా గ్రామాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.పెన్షన్ బియ్యం తీసుకోవాలన్న ఐదు కిలోమీటర్లు వీళ్ల నడవాల్సిందే అని వారన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు ఉన్నాయి తప్ప సిద్దేశ్వరం, చాబోలు గ్రామాల్లో ఒక్క సీసీ రోడ్డు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. రాజకీయ నాయకులు అందిన కాడికి దోచుకునేందుకు తెగబడ్డారు తప్ప పేదలకు సంక్షేమ ఫలాలు అందించే పరిస్థితిలో లేదన్నారు.. ప్రజా సమస్యలపై ఎన్నిసార్లు పిజిఆర్‌ఎస్లో ఫిర్యాదు చేసిన కాగితాల వరకే పరిమితమయ్యాయని పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. ఆఫీసులకే పరిమితమైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి కి ఫిర్యాదు చేస్తామని అవసరమైతే నిరాహార దీక్షకు సిద్ధమని వారు హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో సీపీఐ మండల నాయకులు తిరుపతయ్య, నరసింహ, బాషా గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు..

# "సేవా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలి

**పదోన్నతి బదిలీపై జగిత్యాల జిల్లాకు వచ్చిన హెడ్ కానిస్టేబుళ్లు - జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది.**



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** పదోన్నతి బదిలిలో బాగంగా నిజామాబాద్ ,అదిలాబాద్ జిల్లాల నుండి జగిత్యాల జిల్లా కు బదిలీ అయిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు ఈ రోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# కుప్పిరెడ్డి నాదముని రెడ్డి మృతికి మోహిత్ రెడ్డి నివాళులు

**కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓదార్పు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి కుప్పిరెడ్డి నాదముని రెడ్డి గారు గత నాలుగు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నిండుకుంది. చంద్రగిరి పట్టణంలోని కుప్పి రెడ్డి నివాసంకు గురు వారం చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాదముని రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు నివాళులు అర్పించిన స్థానిక మండల పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలంటూ రాస్తారోకో

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ మండలం....**




**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 6 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ మండలం శాఖ ఆధ్వర్యంలో మరికల్ మండలం సాధించుకొని దాదాపు 12 సంవత్సరాల గడుస్తున్నా ఇప్పటిదాకా,ఈ యొక్క మరికల్ మండలానికి ప్రభుత్వ కళాశాల నిర్మాణం కాలే,దీనివలన అనేకమంది పేద విద్యార్థులు ఇతర జిల్లాలకు మండలాలకు వెళ్లి చదువుకొని వస్తున్నారు,కాబట్టి మరికల్ మండలానికి ప్రభుత్వ కళాశాలలోనూ ఏర్పాటు చేయాలి అంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ నరేష్ గారు,మరికల్ శాఖ ఉపాధ్యక్షులు సురీటీ.బన్నీ, కళామంచి ఇన్చార్జి రాకేష్, ఎస్ఎఫ్ఐ ఇంచార్జ్ చినరాయుడు, ప్రశాంత్,వసంత్,రవి ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# భక్తిమయంగా అయ్యప్ప స్వామి పడి పూజా

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న పరిశా వెంకట్ స్వామి**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల రూరల్) :** బాపట్ల నందిరాజు తోట శివాలయంలో మరీదు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావు గురు స్వాముల ఆధ్వర్యంలో గురువారం భక్తి పరవశంతో అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమం బాపట్ల ఐ న్యూస్ పరిశా వెంకట్ పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవాని, శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి సేవలో తరిశారు. ఈ సందర్భంగా బాపట్ల ఐ న్యూస్ రిపోర్టర్ పరిశా వెంకట్ స్వయంగా స్వాములందరికీ సద్ది కార్యక్రమం ఏర్పాటు చేసి సేవాభావాన్ని ప్రదర్శించారు. పాల్గొన్న స్వాములు ఆయన భక్తిని ప్రశంసించి, అయ్యప్ప స్వామి దయ, దివ్య కృప ఎల్లప్పుడూ వెంకట్ పై ఉండాలని ఆశీర్వదించారు. పడి పూజా, సద్ది సేవలతో ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగి, భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నందిరాజుతోట గ్రామ పెద్దలు మరియు అయ్యప్ప భజన భక్తి బృందం పాల్గొన్నారు.

# రోడ్డు కట్టంగా పడ్డ చింత స్తంభించిన ట్రాఫిక్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 6 :** రోడ్డు కట్టంగా చింత చెట్టు పడి ట్రాఫిక్ అంతరాయం వాటిల్లింది పోలీసులు తొలగించడంతో యధావిధిగా కొనసాగింది చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారి మార్గమధ్యలోని మేకలవారిపల్లి పాఠశాల సమీపంలో గల తరాల నాటి చింతచెట్టు రోడ్డుపై పడింది దీంతో మదనపల్లి చౌడేపల్లి ప్రధాన రహదారిలో తిరుగుతున్న వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది చెట్టును తొలగించడంతో వాహనాలు యధావిధిగా తిరిగాయి వందలాది సంవత్సరాలుగా ఉన్న చింత చెట్టు ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై పడిందని స్థానికులు అన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

**-టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌ని గెలిపే లక్ష్యంగా సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఏఎంసీ వైస్ చైర్మన్ చి. యాదయ్య, గోపాల్ రెడ్డి, స్వామి నాయక్, బాలకృష్ణ, రాకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని దేప భాస్కర్ పిలుపునిచ్చారు

# జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి

- **వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్న జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి కలియుగ దైవం తిరుపతి వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. గురువారం కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామితో పాటు దిగు తిరుపతిలో కొలువై ఉన్న పద్మావతి అమ్మవారిని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి - మంజుల దంపతులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ**

తెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడీటేషన్లు వెంటనే ఇవ్వాలని, ప్రతి మూడు నెలలకోసారి పొడిగించకుండా ఉండేలా చూడాలని మొక్కానన్నారు. వెంటనే అక్రిడీటేషన్ కమిటీలను జిల్లాల వారీగా వేయాలని మొక్కినట్లు ఆయన వివరించారు. రైల్వే పాసులను పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులివ్వాలని, కోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్రంలో అర్హులైన జర్నలిసస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇప్పించేలా చూడాలని స్వామిని కోరానని కిషన్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని, ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలనీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రభుత్వం జర్నలిస్తులతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించేలా పాలన అందించేవిధంగా స్వామి వారు దీవెనలు ఎల్లవేళలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉండాలని మొక్కుకున్నానని కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి - మంజుల దంపతుల వెంట పెండ్యాల శశిధర్ రెడ్డి- శ్రీలత దంపతులు, రాళ్ళబండి చంద్రశేఖర్ రెడ్డి - సాహితీ దంపతులు, పెండ్యాల సుజాత, విజయ, శారద, పవిత, కమల, గౌతమి, గౌరీ, పద్మ, భవాని, శైలజ, లక్ష్మి, వికాస్ రెడ్డి - మౌనిక దంపతులు, అబ్బిడి మల్లారెడ్డి, అబ్బిడి లక్ష్మా రెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, అబ్బిడి గౌతమ్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పాతురి రవీందర్ రెడ్డి, సుధీరెడ్డి రమేష్ రెడ్డి, అబ్బిడి రాజిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి, బండ అశోక్ రెడ్డి, తదితరులున్నారు.

# అమినిగుంట అంగన్వాడీ కార్యకర్త పనితీరుపై విచారణ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 6 :** అమినిగుంట అంగన్వాడీ కేంద్రంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన కార్యకర్తపై గురువారం ఐసిడిఎస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు ఇటీవల రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రుకియా బేగం మండలంలో పర్యటించిన నేపథ్యంలో అంగన్వాడీ కార్యకర్త కమలముపై పలు ఆరోపణలు వచ్చినట్లు జిల్లా అధికార యంత్రాంగానికి ఫిర్యాదు చేసిన విషయం విధితమే దీంతో స్పందించిన జిల్లా పిడి వెంకటేశ్వరి ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు అంగన్వాడి పరిధిలోని పిల్లలు వారి తల్లులు బాలింతలను పిలిపించి గ్రామ పెద్దల సమక్షంలో అధికారులు విచారణ చేపట్టారు ప్రతి ఒక్కరూ తమకు సక్రమంగా అన్ని అందుతున్నాయని ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారం అందరికీ అందుతుందని వారు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు ఈ మేరకు జిల్లా అధికారులకు నివేదిస్తామని ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జంపాల శ్రీనివాసులు శంకర వేణుగోపాల్ ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ కళ్యాణి సూపర్వైజర్ రాధా మహిళా పోలీస్ రేఖ అంగన్వాడీ పరిధిలోని తల్లులు వారి పిల్లలు బాలికలు పాల్గొన్నారు

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

- **భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 2 కోట్లు నష్టపరిహారం అందించాలి నడికుడ శివ**
- **నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఐటీ పార్క్ భూములపై రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి: నడికూడ శివ**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని ఐటీ పార్క్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ. 2 కోట్లు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్ టీయూసి కార్మిక శాఖ అధ్యక్షుడు నడికూడ శివ డిమాండ్ చేశారు. కందుకూరు ఆర్డీవో సమక్షంలో జరిగిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ, "రైతుల కష్టార్జిత భూములు ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం తీసుకుంటున్నప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకూడదు. రైతులకు న్యాయమైన పరిహారం అందే వరకు పోరాటం కొనసాగుతుంది" అన్నారు. రైతుల హక్కులను కాపాడడానికి ఐఎన్ టీయూసి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రం లో రోడ్లు వెంటనే బాగు చేయాలి



- **ఎల్ఐసి ఆఫీసు ముందు ఉన్న గుంతల రోడ్డు పై సిపిఎం నాయకులు ధర్నా.**
- **సిపిఎం జిల్లా -కార్యదర్శి ఆర్ మహిపాల్.**

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఎల్ఐసి ఆఫీసు ఏరియాలో గుంతల మయమైన రోడ్డుపై నిరసన ధర్నా ఆర్ మహిపాల్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్లు బాగుచేయాలని జిల్లాలో రోజురోజుకు యాక్సిడెంట్లు పెరుగుతాయి అనేక మంది పేదలు కూలీలు రైతులు చనిపోతున్న పరిస్థితి జిల్లాలో ఉంది. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పేదలు, ఎంపీ ఎమ్మెల్యే లు లేరు. రోడ్ యాక్సిడెంట్లు అరికట్టాలంటే తక్షణమే రోడ్లు బాగు చేయాలని చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కేటాయించి జిల్లా ఆర్ అండ్ బి, జెడ్పి,పి ఆర్ రోడ్లను బాగు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాము లేనిచో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాలు ముట్టడిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ సత్యనారాయణ నవీన్ నాయకులు అక్బర్ శ్రీనివాస్ లక్ష్మయ్య కృష్ణ రాజేందర్ నర్సింలు అనంతయ్య రాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
7 నవంబర్ 2025


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం సిహెచ్ యాదయ్య

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సామిడి గోపాల్ రెడ్డి,సిహెచ్ యాదయ్య ,మల్లేష్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి గూడ డివిజన్ లో పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి దేప భాస్కర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ,సామిడి గోపాల్ రెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మల్లేష్ యాదవ్ ప్రచారలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లా డుతూ భాస్కర్ రెడ్డి ,సామిడి గోపాల్ రెడ్డి,సిహెచ్ యాదయ్య ,మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటేయాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కుల మత వర్గాలకు అతీతంగా కాంగ్రెస్

# మైనారిటీల సంక్షేమానికి బిఆర్ఎస్ పాలనే నిదర్శనం

- రేవంత్ వ్యాఖ్యలపై సీనియర్ నాయకుడు సూరెడ్డి కృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు.
- మైనారిటీల సంక్షేమానికి బిఆర్ఎస్ పాలనే నిదర్శనం౹ కేసీఆర్ పథకాలను గుర్తుచేసిన సూరెడ్డి కృష్ణారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06 :** మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ లేకపోతే ముస్లింలు లేరు అంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య యావత్ ముస్లిం సమాజాన్ని అవమానించే విధంగా ఉందని ఆయన అన్నారు.మైనారిటీల సంక్షేమానికి గత పది సంవత్సరాల



బిఆర్ఎస్ పాలననే నిదర్శనమని తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో మైనారిటీ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు.ముఖ్యంగా రంజాన్ వేడుకలకు ప్రభుత్వ మద్దతు,మైనారిటీ పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం, హజ్ కమిటీ ఏర్పాటు,ఉర్దూ భాషా పరిరక్షణ, విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ఇమామ్- మౌజమ్ లకు నెలవారీ భృతి, ముస్లింలకు 12% రిజర్వేషన్ల తీర్మానం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు.స్వయంగా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మై స్టేట్,మై కేసీఆర్,మై గవర్నమెంట్ అని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీ పక్షపాత పాలనకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు.ప్రజల ముందుకు అబద్ధపు హామీలతో వచ్చేవారిని కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరిస్తూ,నిజమైన అభివృద్ధి ప్రజలే గుర్తిస్తారని సూరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నంది అవార్డు ప్రధానం

**డా, సురభి శ్రీధర్ కు. నంది అవార్డు ప్రధానం.**

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాల కు . ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో, బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ మ-షీరాబాద్ లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో. వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు జాతీయస్థాయి అవార్డులు ప్రధానం చేశారు దీనిలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ నంది అవార్డు ను సురభి శ్రీధర్ కు అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు... తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిస్సహాయులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. తను తీసుకుంటున్న ప్రతి అవార్డు తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు. సురభి శ్రీధర్



కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



- రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలి
- ప్రభుత్వ మద్దతు ధరలపై స్పష్టత ఇచ్చిన బి.ఎస్.లత

**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** మెట్ పల్లి మండల పరిధిలోని చౌలమద్ది, రామారావుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**సదుపాయాలపై సూచనలు**

కొనుగోలు కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, ప్యాడి క్లీనర్స్, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు. అలాగే రైతులకు అవసరమైన మద్దతు ధర వివరాలు, టోల్‌ఫ్రీ నంబర్ వంటి సమాచారం స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు



ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రైతులు ధాన్యం కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు ఇవ్వడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి, పంట రుసుమును సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

**రైతులకు సూచనలు**

అనంతరం అదనపు కలెక్టర్ లత రైతులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ సీజన్‌లో పంటకు మద్దతు ధరగా ఏ గ్రేడ్ రకానికి ₹.2389, బి గ్రేడ్ రకానికి ₹.2369 నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే అందించాలని, ప్రైవేట్ వ్యాపారుల చెరలో పడకూడదని సూచించారు. ధాన్యాన్ని పూర్తిగా శుభ్రపరచి, తగిన తేమ శాతం (17% లోపు) కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా రైతులు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1800-425-8187 కు కాల్ చేయాలని వివరించారు. ఈ తనిఖీలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల సందర్భంగా నవీన్ యాదవ్ గెలుపు కోసం..

**గన్నేరువరం కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ కు తరలి వెళ్లారు**



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా గన్నేరువరం కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ జూబ్లీహిల్స్ కు తరలి వెళ్లారు జూబ్లీహిల్స్ ప్రచారంలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ కమ్మంపల్లి సత్యనారాయణ కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి మాతంగి అనిల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# అకాల వర్షాలతో రైతుల పంట నష్టం

**రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలన్న రైతు చేపంగి జగన్.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నాయని రైతు చేపంగి జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాలకు రైతుల పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గుర్తించి,నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవాలని కోరుతూ,రైతు మన దేశానికి అడ్డుగోడ.అకాల వర్షాలు,ప్రకృతి విపత్తుల వల్ల రైతు బీదరికంలో మునిగిపోకుండా ప్రభుత్వం తక్షణ సాయం అందించాలి, అని జగన్ అన్నారు.మంగళవారం భారీ వర్షం కారణంగా పెద్దకుంట చెరువు సమీపంలోని పంట పొలాలు నీట మునిగిపోయాయని, వరి, పత్తి, మొక్కజొన్న ,కూరగాయలు మరియు ఇతర పంటలు పాడైపోయాయని తెలిపారు. మండల అధికారులు, గ్రామ పెద్దలు కలిసి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



**నేటి సాక్షి అనంతగిరి :** మండల కేంద్రంలో తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ముప్పైఒకటవ (31) రోజు సుమారుగా 350 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు. గురువారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలుగా ఖానాపురం వాస్తవ్యులు ఆశీర్వాదం గురుస్వామి,కోటమ్మ దంపతులు వారి కుమారుడు రాహుల్ వ్యవహరించినారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, కుందురు జైపాల్ రెడ్డి,ప్రసాద్, భూపతి రావు, గింజుపల్లి సురేష్, గింజుపల్లి రఘు, జగన్, కనగాల వీరయ్య, స్వాములు ,తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ చెప్పినట్టుగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి...



**నేటి సాక్షి, నారాయణపేట,నవంబర్ 6 :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ లబ్ధిదారులకు ముగ్గు వేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చినట్టుగా మాట ప్రకారం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని అన్నారు, పార్టీలకతీతంగా తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేని టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల విషయం లో రాజకీయం చేస్తున్నారని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా పేద ప్రజలకు అర్హులు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, అలాగే లబ్ధిదారులు కూడా ప్రభుత్వ సూచనల మేరకు ఇల్లు నిర్మించుకోవాలని ఐదు లక్షలు ఎక్కడ ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో డబ్బులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొనుంగేరి హనుమంతు, మాజీ సర్పంచ్ జయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లక్ష్మారెడ్డి, కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు యాదగిరి, భీమేష్ బండ కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచందర్, తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ రాజు, నారాయణరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆఫీస్ ముందు మున్సిపల్ కార్మికులు నిరసన



- మున్సిపల్ కార్మికులకు 2 సంవత్సరాల పెండింగ్ యూనిఫాంలు, సబ్బులు నూనెలు, బూట్లు,గ్లౌజులు, శీతాకాలం జెర్కిన్లు ఇవ్వాలి.
- పండగలకు సెలవులు, బోనసులు ఇవ్వాలి-
- తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా లో 2వరోజు వికారాబాద్ మున్సిపల్ యూనియన్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ అధ్యక్షతన మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ గత 2ఏండ్లుగా మున్సిపల్ కార్మికులకు రావాల్సిన యూనిఫాంలు సబ్బులు నూనెలు బూట్లు బ్లౌజులు వనకాలం చలికాలం జెర్కిన్లు జాకెట్లు ఇవ్వలేదు. పెండింగ్ పీఫ్ డబ్బులు 2011నుండి 2015 వరకు రావలసి ఉంది నేటికి ఇవ్వలేదు. సమాన పనికి సమన వేతనాలు ఇవ్వడం లేవు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేలు అమలు చేయడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి కనీస వేతనాలు అమలు చెయ్యాలి. జిల్లా అధికారులు రెగ్యులర్ వేతనాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వనికి జిల్లా యూనియన్ సీఐటీయూ గా డిమాండ్ చేస్తున్నాము.లేనిచో ఆందోళనలు నిరసనలు చేపడతామని ప్రభుత్వనికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జంగమ్మ కమలాబాయి ధర్మి బాయి మరియమ్మ శేఖర్ రాములు సంతోష్ కిషన్ శ్రీను అరుణ్ బాబు దశరథ్ వెంకటయ్య గట్టయ్య భాస్కర్ బందమ్మ శంకర్ మల్లేష్ నట్సిములు మహేందర్ అనంతయ్య బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్

- పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సంజయ్‌కు రిటన్ గిఫ్ట్ ఇవ్వాలి...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హెూమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను గురువారం చందుర్తి, మల్యాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వేములవాడ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు వికాస్ రావు తెలిపారు. విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించూకున్నట్లు ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

జగిత్యాల జ్యోతి హైస్కూల్,ఐఐటీ అకాడమీలో విద్యార్థులకు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని జ్యోతి హై స్కూల్ - IIT అకాడమీలో " సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమం DSP రఘు చందర్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ పోలీస్ అధికారులు CI కరుణాకర్ , SI రవికిరణ్, కుమార స్వామి విచ్చేసి, విద్యార్థులకు ప్రస్తుత డిజిటల్ యుగంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి సమగ్రంగా వివరించారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్‌లు, మరియు మోసపూరిత లింక్‌ల ద్వారా జరుగుతున్న మోసాలను గుర్తించే పద్ధతులు, వాటి నివారణ చర్యలు, మరియు బాధితులు తీసుకోవాల్సిన తక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు ఇంటర్నెట్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంచుకోవద్దని, అనుమానాస్పద లింక్‌లు క్లిక్ చేయరాదని సూచించారు. చిన్న వయసులోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దాని వల్ల సమాజానికి మేలు కలగాలని ప్రేరణాత్మకంగా చెప్పారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా వినిపించి, తమ సందేహాలను పోలీస్ అధికారులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ, "విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెరగడం చాలా అవసరం. ఇలాంటి కార్యక్రమాలు వారికి భద్రతా అవగాహనను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో....

వెంగళరావు నగర్‌లో బీజేపీ నాయకులు రావుల శేషగిరి, లలల శేఖర్ యాదవ్ ఇంటింటా ప్రచారం



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 6:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వెంగళరావు నగర్ 125,126,124 బూతులలో ఇంటింటా ప్రచారంలో బండారి విజయలక్ష్మి పాటు కలిసి పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి , జే.కే శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ, జోగారావు, రమాదేవి, శారద పాల్గొన్నారు

# జాజాపూర్ విద్యార్థుల ప్రతిభ జిల్లా స్థాయికి ఎంపిక



**నేటి సాక్షి, నారాయణపేట నవంబర్ 6 :** ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నారాయణపేటలో టీ షార్ట్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి ప్రతిభ పోటీల్లో ప్రతిభ పోటీలలో జాజపూర్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనందుకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు తెలియచేశారు క్విజ్ జనరల్ నాలెడ్జ్ వ్యాసరచన ఉపన్యాస పోటీలు మండల స్థాయిలో నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో జిల్లా స్థాయికి జాజపూర్ విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి భారతి జనరల్ నాలెడ్జ్ పోటీలలో శివకుమార్ ద్వితీయ బహుమతి ఉపన్యాస పోటీలలో అంజలి ద్వితీయ బహుమతి క్విజ్ పోటీలలో అక్షయ జిల్లా స్థాయికి ఎంపికైనదిగ్రామ ప్రజలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందము మంగళ భాను ప్రకాష్ లక్ష్మణ్ ప్రతాప్ శ్రీదేవి శిరీష నిర్మల శశికళ రఘురాం రెడ్డి నరసింహ నరసింహ ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల అభినందించడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా...

బోరబండలోని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 6 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా దివంగత మాగంటి గోపినాథ్ భార్య బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థి మాగంటి సునీత ఓటు వేయాలని కోరుతూ ఈరోజు ఉదయం బోరబండ డివిజన్ లో ప్రచారంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జల్పల్లిలో వ్యక్తి అదృశ్యం



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06 :** బాలాపూర్ మండలం జల్పల్లి గ్రామానికి చెందిన గుజ్జరోలు అశోక్ (36) అనే వ్యక్తి గురువారం నుండి కనిపించడంలేదని ఆయన భార్య గుజ్జరోలు అర్చన (32) ఫిర్యాదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం - నవంబర్ 5వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో అశోక్ తన ఆటోలో మొబైల్ ఫోన్ ఉంచి దుర్గానగర్‌లో టీ తాగడానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి మొబైల్ కనిపించలేదని తెలిసింది.ఆ విషయం తర్వాత ఇంటికి వచ్చి మద్యం సేవించి మధ్యాహ్నం భోజనం చేసి నిద్రపోయాడు. సాయంత్రం 6 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఎక్కడా కనపడలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. అదృశ్యమైన వ్యక్తి వివరాలు:తెల్లగా,ఎత్తు 5.4 అడుగులు,తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలడు.ఇంటి నుండి బయలుదేరినప్పుడు తెలుపు రంగు షర్ట్, నీలం రంగు ట్రాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడు.పోలీసులు కేసు నమోదు చేసి గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
7 నవంబర్ 2025


# శాంతియుత జగద్గిరిగుట్ట కోసం ప్రతి ఒక్కరం పాటుపడదాం

## అఖిలపక్ష నాయకుల పిలుపు.



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 6 :** జగద్గిరిగుట్టలో బుధవారం నాడు జరిగిన హత్య ఘటన చాలా దారుణమని సభ్య సమాజం భయభ్రాంతులకు గురైందని ఇలాంటి సంఘటనలు మరోసారి పునరువృతం కాకుండా చూడడానికి జగద్గిరిగుట్టలోని ప్రతి ఒక్కరూ పాటుపడాలని దానికి పోలీస్ అధికారులు కూడా సహకరించాలని కోరుతూ నేడు అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహం దగ్గర సంఘటనను ఖండించి జగద్గిరిగుట్ట సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు మెమోరండం ఇవ్వడం జరిగింది. జగద్గిరిగుట్ట అంటే మినీ తెలంగాణగా పేరుపొంది రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వలస వచ్చే కార్మికులకు నిలయంగా ఏర్పడి అందరూ కలిసిమెలిసి జీవించే ప్రాంతమని అందరూ భావించే వారని,కానీ నేడు గంజాయి కారణంగా జగద్గిరిగుట్టలో దాడులు హత్యలు గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఏదో ఒక దగ్గర ఇటువంటి హత్యలు జరుగుతున్నాయని దీనివల్ల జగద్గిరిగుట్టకు చెడ్డ పేరు రావడమే కాకుండా ఇక్కడికి కొత్తవాళ్లు రావడానికి ఇబ్బంది పడితే రాబోయే రోజుల్లో జగద్గిరిగుట్ట ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని కావున ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా జగద్గిరిగుట్ట వాసులందరూ రాజకీయాలకతీతంగా కలిసివచ్చి అన్ని బస్తీలలో బస్తీ పెద్దలు మరియు యువకులు కలిసి గంజాయి నిరోధక కమిటీలు ఏర్పాటు చేసి గంజాయి బస్తీలలోకి రాకుండా చేయగలిగితే ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగవ ని మంచి శాంతియుత వాతావరణం ఏర్పడి ప్రజలు సంతోషంగా కలిసిమెలిసి జీవించే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరం మన బాధ్యతగా ఈ పోరాటంలో కలిసి రావాల్సిందిగా కోరారు. అనంతరం జగదీర్ గుట్ట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు వినతి పత్రం సమర్పించి బస్తీలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో గస్తీని మరింత తీవ్రతరం చేయాలని గంజాయి లభించిన వారిని మరియు అమ్మిన వారిని ఈ ప్రాంతంలో ఉండకుండా బహిష్కరించాలని కోరారు. దానికి బస్తివాసులందరూ మీ తోడుంటారని జగద్గిరిగుట్టను గంజాయి లేని ప్రాంతంగా నిర్మించడంలో పోలీసులే బాధ్యత వహించి పౌర సమాజాన్ని కదిలించాలని కోరారు. జగద్గిరిగుట్టలో గంజాయిని లేకుండా చేయడానికి ఈ నెల 11 నాడు అన్ని బస్తీ కమిటీలతోటి సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్, టిఆర్ఎస్, ఏ ఐ టి యు సి, జనసేన, ఎం ఆర్ పి ఎస్, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, కాంగ్రెస్ నాయకులు సాయి పంతుల, టిఆర్ఎస్ నాయకులు సాజిద్, జనసేన నాయకులు సతీష్, మహాజన జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు దప్పు రామస్వామి, తొండ వెంకట్, సిపిఐ సహయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సదానంద్, కే వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, మైనారిటీ నాయకులు ఇమామ్, జంబు, భాస్కర్, మల్లేష్, నరసింహ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా ప్రచారంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 6 :** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు కొల్లూరు లోని ప్రభుత్వ డబల్ బెడ్ రూమ్ వసతి సముదాయంలో కాలనీవాసులకు సత్వరమే మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రధాన సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కాలనీలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు పరిష్కారం దిశగా అధికారులతో చర్చించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లేచోట ఇన్ అండ్ అవుట్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి , మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం, ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ నిర్మాణానికై ఐదు లక్షల రూపాయలు ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం ప్రస్తుత మన తెలంగాణ ప్రభుత్వం అని చెప్పడం జరిగింది.

# తహసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

- భూ-భారతి' ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని ఆదేశం

**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత గురువారం మెట్ పల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పనుల ప్రగతిని, రికార్డు నిర్వహణను, ప్రజా ఫిర్యాదుల పరిష్కార పరిస్థితిని ఆమె సమీక్షించారు.

### 'భూ-భారతి' సమస్యలపై సమీక్ష

ఇటీవల ప్రారంభించిన 'భూ-భారతి' రెవెన్యూ సదస్సులో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. భూ వివాదాలపై తక్షణ చర్యలు తీసుకొని, ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.

### మీసేవ సర్టిఫికెట్ల జారీ వేగవంతం చేయాలి



మీసేవ ద్వారా జారీ చేసే అన్ని రకాల సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉండకూడదని, ప్రజలకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. 'ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలు సకాలంలో అందించటం ప్రభుత్వ లక్ష్యం'అని అదనపు కలెక్టర్ లత స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం




- జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 'సైబర్ జాగృక్త దివస్' కార్యక్రమాలు నిర్వహించిన పోలీసులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు 'సైబర్ జాగృక్త దివస్' పేరుతో ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో గురువారం నిర్వహించారు.

### విద్యార్థులు, యువత, ప్రజల్లో చైతన్యం- కోరుట్ల సిఐ సురేష్ బాబు

సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో విద్యార్థులు, యువత, గృహిణులు, ఉద్యోగులలో సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో పోలీసులు ప్రత్యక్షంగా కలుసుకుని సూచనలు చేశారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ లావాదేవీలలో భద్రతా చర్యలు, ఫేక్ లింక్‌లు, ఫోన్ కాల్స్, మోసపూరిత యాప్స్ నుండి రక్షించుకునే పద్ధతులపై కోరుట్ల సిఐ సురేష్ బాబు వివరించారు.

### త్వరగా డబ్బు సంపాదించవచ్చు' అన్న ఆశతో

### మోసాలు

అనంతరం ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ, 'ప్రస్తుతం వ్యాపార పెట్టుబడులు, ఆన్‌లైన్ ట్రేడింగ్, %స్టూ% స్కామ్‌ల పేరుతో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ మోసాలకు ప్రధానంగా సీనియర్ సిటిజన్లు, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, గృహిణులు బలవుతున్నారు' అని తెలిపారు. నకిలీ పెట్టుబడి యాప్స్, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు లోనవకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్త అవసరం

వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలను వాడేటప్పుడు పిల్లలు, యువత జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసు అధికారులు సూచించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయడం వంటి చర్యలతో మోసగాళ్లకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

### ఉపాధ్యాయులూ చైతన్యం కల్పించాలి

విద్యార్థులకు మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని సూచించారు. 'మన సమాజంలో సైబర్ అవగాహన పెంపొందితేనే ఈ నేరాలపై కట్టడి సాధ్యం అవుతుంది' అని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ విటల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ...

## జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:** రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామ రెవెన్యూ గల్ల ఓ ఫామ్ హౌస్‌లో సి.ఎస్. విటల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. ఈ టోర్నమెంట్ నవంబర్ 8,9 తేదీలలో జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎలవర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు ప్రధాన అతిథులుగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి,మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మీనారాయణ,మరియు రిటైర్డ్ నేవీ అధికారి సంజీవ్ గుప్తా హాజరవుతున్నారని చెప్పారు. టోర్నమెంట్‌ను కృష్ణప్రియ కందరవల్లి ప్రారంభించనున్నారు. పురుషుల విభాగంలో మొదటి బహుమతి రూ. 1లక్ష,రెండో బహుమతి రూ. 50 వేలుగా నిర్ణయించగా,మహిళల విభాగంలో మొదటి బహుమతి రూ. 25 వేలూ, రెండో బహుమతి రూ. 10 వేలుగా ప్రకటించారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ ప్రభుత్వం,సౌత్ సెంట్రల్ రైల్వే,జీఎస్టీ వైజాగ్,జీఎస్టీ చెన్నై,జీఎస్టీ ముంబై,ఆర్మీ ఏఎస్‌సి,రెడ్ ఆర్మీ, గ్రీన్ ఆర్మీ,తమిళనాడు టైగర్స్ జట్లు పాల్గొననున్నాయి. మహిళల విభాగంలో సౌత్ సెంట్రల్ రైల్వే, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, సేవా, ఎస్‌ఆర్ఎం జట్లు పోటీ పడనున్నాయి..

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ నలుగురు నిందితులకు హుస్నాబాద్ కోర్టు మెజిస్ట్రేట్ ఒక్కరికి ₹10,000 చొప్పున 40,000₹జరిమానా విధించారని బెజ్జంకి ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడపడం ప్రమాదకరమై ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు.

# ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను పట్టుకుని...

## చర్చల అనంతరం వదిలేశారా!?



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవి నాయక్) నవంబర్ 6 :** మహబూబాబాద్ జిల్లా, నరసింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి గ్రామ శివారులో ఆకేరు వాగు వద్ద అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందనే సమాచారం ఆధారంగా రెవెన్యూ శాఖ సిబ్బంది దాడులు నిర్వహించారు. దీంతో అక్కడ ఇసుకతో నిండిన రెండు ట్రాక్టర్లు పట్టుబడ్డాయని గ్రామస్థులు తెలిపారు. అయితే, కొద్ది సేపటికి రెవెన్యూ అధికారులు "చర్చల అనంతరం" ఆ ట్రాక్టర్లను వదిలేశారనే వార్త ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. స్థానికులు ఈ ఘటనపై ప్రశ్నిస్తున్నారు "చట్టం అందరికీ సమానమైతే, అక్రమంగా ఇసుక తవ్వినవారిని ఎందుకు వదిలేశారు?" ఇక ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సమాచారం ప్రకారం, ఇసుక రవాణాలో కొంతమంది ప్రభావశీలులు కూడా ప్రమేయం ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సిసిఐ కొనుగోలు సెంటర్ వద్ద సిపిఐ నిరసన



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండలంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాల ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లాడుతూ, కిసాన్ కపాస్ యాప్ ను వెంటనే ఎత్తివేయాలి, ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితిని తొలగించాలి, తేమ శాతం 8 నుంచి 16 వరకు ఉన్న పత్తిని కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పత్తి పంట దెబ్బతిందని, రైతులకు ఎకరానికి ₹20,000 నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సిసిఐ నిబంధనలు రైతులను ఇబ్బందులపాలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంఘం మధు,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు దొంతరవేణి మహేష్ ,సిపిఐ గ్రామ కార్యదర్శి కల్లూరి బాలమల్లు, బండి సమ్మయ్య, సంఘ తిరుపతి ,రామంచ శేఖర్, కుంట లక్ష్మణ్, తిరుపతి పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# హాస్టల్ వార్డెన్ భద్రతా లోపం

**హాస్టల్ వార్డెన్ భద్రతా లోపమేనని వార్డెన్ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్..**



**నేటి సాక్షి:నంద్యాల జూపాడుబంగ్లా 06 :** నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్లో హాస్టల్ నందు దళిత విద్యార్థిని విద్యార్థుల పట్ల అభద్రత లోపం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అసలు వాటిని ఫోన్లు ఏమని మందలించిందో విద్యార్థి ఆ మందలింపు వలన మనస్థాపానికి లోనై బయటనే ఎలుకల మందు తెచ్చుకోవడం జరిగింది.దీన్ని సేవించేలోపే విద్యార్థి మిత్రులు తీసివేశారు. దీనికి కారణమైన వార్డెన్ ను విచారించి వెంటనే సస్పెండ్ చేయాలని ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని అలాగే హాస్టల్ వార్డెన్ పై ప్రిన్సిపాల్ మరియు సమగ్ర సర్వ శిక్ష అధికారి మరియు గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి పర్యవేక్షణ లోపం ఉండటం వల్ల ఈ చర్యలు జరిగాయి. కాబట్టి హాస్టల్ వార్డెన్ పై ప్రిన్సిపాల్ మరియు సమగ్ర సర్వ శిక్ష అధికారి మరియు గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి సమగ్ర సర్వ శిక్ష అధికారి బాధ్యత లోపం వలన ఈ సంఘటన జరిగింది కాబట్టి అధికారుల పై వెంటనే కఠినచర్యలు తీసుకోవాలని పై అధికారులను మరియు జిల్లా కలెక్టర్ గారికి మరియు లోకాయుక్త మానవ హక్కుల కమిషన్ను దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు

# వైభవంగా ప్రారంభమైన శ్రీ కాళభైరవ నవరాత్రులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో గురువారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హోమలలో భాగముగా రెండవ రోజు 11,116 మాషచక్ర ములతో విద్యను, జ్ఞానమును, సిద్ధిని ప్రసాదించే శ్రీ సిద్ధ భైరవ హోమము హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు

# జీర్ణోదరణ పుష్కర కుంభాభిషేక మహోత్సవం..

**మహా గణపతి నాగదేవత అభిషేకం**



**నేటి సాక్షి శ్రీరంగరాజపురం :**శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ భజన మందిర జీర్ణోదర పుష్కర కుంబాభిషేక మహోత్సవం బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు పాటు నిర్వహిస్తారు గురువారం నాగదేవత ఆలయం వద్ద వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు గురువారం కలశ ప్రతిష్ట ప్రధాన కలశ ప్రతిష్ట నవగ్రహ కలశ ప్రతిష్ట కలశ ఆవాహనలు ప్రధాన కలశ ఆవాహనాలు మహాగణపతి హోమం పంచసూక్తి హోమం నవగ్రహ నక్షత్ర లక్ష్మీనారాయణ హోమం లఘు పూర్ణాహుతి మంగళహారతి తీర్థ ప్రసాదములు నాగదేవత విగ్రహ కరికోలం ఊరేగింపు కలశవాహనాలు పంచసూక్తి పారాయణము మహాగణపతి నాగదేవత అభిషేకము శ్రీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు మధ్యాహ్నం రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆలయ నిర్వహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గుడివాడ కుమార్ నాయుడు గుడివాడ మోహన్ బాబు నాయుడు, సందీప్,వెంకటరత్నం నాయుడుసాంబశివ నాయుడు మాధవ నాయుడు,హరి నాయుడు , ,నితీష్ చౌదరి, వెంకటేష్ శేషాద్రి,భరత్ కిషోర్ వెంకటేష్,శ్రీధర్ , సురేష్ రోహిత్ వినయ్ భార్గవ్ కె వెంకటేష్ పృధ్వీ జగదీష్ చందు బాబు నాయుడు బాలాజీ , రోహిత్, రుకేష్ కార్తీక్, అఖిల దీపక్ మధు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ హాల్లో టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ ఇమ్రాన్, రవీందర్రావు లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని కొనియాడారు. ఈ సంఘం దేశంలోనే ప్రథమ జర్నలిస్టు సంఘం అని తెలిపారు. ఐ ఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను నెమరు వేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశ వ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్పూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంజీవ రాజ్, ఆర్ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ముబిన్, దశరథం, సంయుక్త కార్యదర్శులు కాంతారావు, మాకు రాయలింగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగారెడ్డి , ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, సంఘ సభ్యులు, నరేందర్ రావు, మోస మహేష్, శ్రీధర్, కృష్ణ కుమార్, గంగాధర్, రమేష్, అజయ్ కుమార్, రాజశేఖర్, సతీష్ రెడ్డి, సురేష్, అబ్దుల్ కరీం, రాజ్ కుమార్ , జి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- **రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ ఐపీఎస్**



**నేటి సాక్షి శంకర్‌పల్లి: నవంబర్ 06:** విద్యార్థులు ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ (ఐపీఎస్) అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఇక్ఫాయ్ కళాశాలలో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు సైబర్ జాగరూక్తా దివస్ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ యోగేష్ గౌతమ్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ సంబంధిత మోసాలు, ఇన్వెస్ట్మెంట్ మోసాలు, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, లోన్ యాప్ లు, ఓటిపి, సైబర్ క్రైమ్ పోర్టల్ ల పై వివరించారు. ఒకవేళ ఇలాంటి ఏవైనా మీ మొబైల్ ఫోన్ కు వచ్చినచో వెంటనే స్పందించి పోలీస్ శాఖకు లేదా 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్ లో ఓటిపికాని, బ్యాంక్ ఖాతా నంబర్లు కానీ, ఆధార్ నంబర్ కానీ, పోలీసు వాళ్ళ డిపితో వచ్చిన కాల్స్ కు కానీ ఎట్టి పరిస్థితుల్లో స్పందించకూడదని వివరించారు. కార్యక్రమంలో మోకిల సిఐ వీరబాబు గౌడ్, ఎస్సై లు కోటేశ్వరరావు, చెన్నారెడ్డి, ఇక్ఫాయ్ ఇన్చార్జి, వైస్ ఛాన్స్ లర్ ప్రొ. డా. తమ్మ కోటిరెడ్డి, రిజిస్టర్ డా. ఎస్ విజయలక్ష్మి, డైరెక్టర్ లు ప్రొ. డా. వేణుగోపాలరావు, డా. కేఎల్ నారాయణ, జాయింట్ రిజిస్ట్రార్ వి మధుసూదన్ రావు, హర్షిత్, అభిషేక్ చౌదరి, దృష్టి, సౌరన్ షా, ఔరోబింద్, అంజోనావో దాస్, శ్రేయా సింగ్, మౌలి శ్రీవాస్తవ, ఆదిత్య, ప్రతాప్ సింగ్, అధ్యావి ఆదర్శ్, అర్చన దాస్, అదితి షిండే, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షుడు అంజిత్**

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని మరియు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గోదావరిఖని హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.సందర్భంగా టౌన్ ఉపాధ్యక్షుడు అంజిత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్య రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు, పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు భరోసా కల్పిస్తూ రియంబర్స్మెంట్ పథకం తీసుకురావడం జరిగింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో రియంబర్స్మెంట్ పథకాన్ని తీసివేసే కుట్ర జరుగుతుంది ఇది సరైనది కాదని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న 8025 కోట్ల బకాయిలు విడుదల చేయాలి అని అన్నారు. పేద విద్యార్థుల పట్ల ఎందుకు కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది అని మండిపడ్డారు, ఇప్పటికే ప్రభుత్వం యజమానాలతో గతంలో చర్చలు జరిపి దసరా దీపవళి 1200 కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు విడుదల చేయలేదు, యాజమాన్యంలు 3 నుండి కళాశాల నిరవధిక బంద్ కు పిలుపునివ్వడం జరిగింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షిత్, కౌశిక్,బాలయోగి, అంజి, వర్ధన్, చరణ్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన తప్పదు

- **జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన తప్పదని హెచ్చరిక - టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గం.**




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06 :**శంకర్‌పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్‌లో రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ ఆధ్వర్యంలో జరిగిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలు,వాటి పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం,జాప్యంపై విస్తృతంగా చర్చించారు.ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం పట్ల సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపినప్పుడు గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు చేసినట్లు గుర్తుచేసింది.ఇంటి స్థలాలు,ఆరోగ్య పథకం,అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలను త్వరితగతిన పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వం ను డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సానుకూలంగా ఉందన్నారు.ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.ఫిబ్రవరి మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఐజేయు జాతీయ ప్లీనరీ విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.జనవరిలో రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్ ,కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు సమావేశం నిర్ణయించింది.ఇటీవల అకాల మరణం చెందిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పిస్తూ,మౌనం పాటించింది.సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
7 నవంబర్ 2025
15

# ఉచిత విద్య, వైద్యంను ప్రభుత్వం పేదలకు దూరం చేస్తోంది

- ఒక్క సంతకంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకుందాం
- కమీషన్ల కోసం కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోంది
- నడవలూరు కోటిసంతకాల సేకరణలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యంను ప్రభుత్వం పేదలకు దూరం చేస్తోందని, ప్రభుత్వ కుట్రలను అడ్డుకునేందుకు చేపట్టిన ప్రజా ఉద్యమంలో అందరూ భాగస్వాములై ఒక్కసంతకం పెట్టాలని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో గురువారం జరిగిన కోటి సంతకాల సేకరణలో ఆయన పాలుపంచుకున్నారు. ముందుగా గ్రామస్తులతో సమావేశమైన ఆయన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి జగనన్న కట్టిస్తే ఆ కాలేజీలను నిర్వహించడం కూటమి ప్రభుత్వానికి చేతకాక ప్రయివేటుపరం చేస్తోందన్నారు. కొన్ని కాలేజీలు దశల వారీగా నిర్మాణాలు ఆగిపోతే వాటిని పూర్తి చేయలేక కమీషన్ల కోసం కక్కుర్తిపడి ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెడుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో మొదటి రెండేళ్లు కరోనాతో కాలం గడిచిపోగా మిగిలిన మూడేళ్ల కాలంలో 17 మెడికల్ కాలేజీలను కట్టించిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసం జగనన్న చేశారని, పేద ప్రజలకు మెరుగైన వైద్యవిద్య, కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించాలని తపన పడ్డారన్నారన్నారు. జగనన్న ప్రభుత్వం పేదలకు మంచి జరగాలని చిత్తశుద్ధితో ఆలోచన చేసి మెడికల్ కాలేజీలను కట్టిస్తే ఈ కూటమి ప్రభుత్వం కమీషన్లు కోసం కక్కుర్తిపడి వాటిని ప్రయివేటు పరం చేస్తోందన్నారు. పేదలకు అందాల్సిన ఉచిత వైద్యం, విద్యార్థులకు వచ్చే మెడికల్ సీట్లును రాకుండా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమే అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యగా బావిస్తున్నామన్నారు. భారత దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి రాలేదని, అది కూడా పిపిపి పద్ధతిలో ప్రయివేటు వ్యక్తులకు 66 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేలా జీఓలు ఇవ్వడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. 66 ఏళ్ల తరువాత ఆ భవనాలు పదిలంగా ఉంటాయా..? అక్కడ ప్రజలకు అనుకున్నంత స్థాయిలో వైద్యం దొరికే పరిస్థి ఉంటుందా ? అన్న విషయాలు అందరూ ఆలోచన చేయాలన్నారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తోందా.. పెద్దలు కోసం పని చేస్తోందా అర్థం కావడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేసే కుట్రలను ఆపాడానికి రాజ్యాంగ పరిరక్షకులైన రాష్ట్ర గవర్నర్‌కు ప్రజల సంతకాలతో కూడిన ప్రతులను అందజేసే బృహత్తరమైన కార్యక్రమానికి జగనన్న పిలుపునిచ్చారన్నారు. ఆయన పిలుపు మేరకు ప్రతి ఒక్కరు ప్రజా ఉద్యమంలో పాల్గొని సంతకాలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్‌రెడ్డి, నడవలూరు సర్పంచ్ గణపతిరెడ్డి, వైస్ ఎంపిపిలు కవితా భాస్కర్ యాదవ్, లావణ్య చంద్రబాబు,టి.గిరిధర్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బోడిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మండల పార్టీ మహిళాధ్యక్షురాలు జ్యోతి, పవన్‌కుమార్‌రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు నెల్లేపల్లి వెంకటేష్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు యశ్వంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గంగరామిరెడ్డి, ముచ్చేలి భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బాబురెడ్డి, వైస్ ఎంపిపిలు కవిత భాస్కర్ యాదవ్, లావణ్య చంద్రబాబు, లక్ష్మి నారాయణ రెడ్డి, వాసుదేవ రెడ్డి, గిరిధర్ రెడ్డి,హరిరెడ్డి, సతీష్ రెడ్డి, యం.వెంకట మునిరెడ్డి, ఎన్ వెంకట మునిరెడ్డి , చిరంజీవి నాయుడు, నాదెండ్ల గోపి చౌదరి, పురుషోత్తం నాయుడు,ఇరగమరెడ్డి,మాధాసు మురగయ్య,హిమాల్ రెడ్డి, గురుస్వామి రెడ్డి, భాస్కర్ రాయలు గ్రామస్తులు, వైఎస్సార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మల్యాల పోలీస్ స్టేషన్లో యువకుడి 'హల్ చల్'.!



- పోలీసులు స్పందించలేదని 'ఠాణా-గోడ' ఎక్కి పెట్రోల్ పోసుకున్న యువకుడు
- తల్లి ఆత్మహత్య కేసులో న్యాయం కావాలంటూ మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా మల్యాలలో గురువారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్ గేటు గోడ ఎక్కి ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. సమయానికి అప్రమత్తమైన పోలీసులు, స్థానికులు కలసి అతడిని కిందకు దింపి ప్రాణాపాయం నుండి రక్షించారు.

## తల్లి మరణంపై అనుమానం - చర్యలు లేవని ఆరోపణ

వివరాల్లోకి వెళ్తే, నూకపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీకి చెందిన మహ్మద్ అఖిల్ అనే యువకుడి తల్లి అన్వర్ బేగం ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మరణించింది. ఆ ఘటన వెనుక ఉన్న కారణాలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ అఖిల్ పలుమార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నాడు.

గోడ ఎక్కి పెట్రోల్ పోసుకున్న యువకుడు

పోలీసులు తన ఫిర్యాదుపై స్పందించడం లేదన్న ఆవేదనతో గురువారం ఉదయం మల్యాల పోలీస్ స్టేషన్ గేటు వద్ద గోడపైకి ఎక్కి ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు అఖిల్. నిప్పు అంటించుకునే లోపే అక్కడ ఉన్న పోలీసులు, ప్రజలు అతడిని కిందకు దించి అదుపులోకి తీసుకున్నారు. వెంటనే అతడిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## 'తల్లికి న్యాయం కావాలి' -అఖిల్ ఆవేదన

అఖిల్ మాట్లాడుతూ, 'నా తల్లి చనిపోయిన తర్వాత కూడా పోలీస్‌లు ఏ చర్య తీసుకోవడం లేదని అఖిల్ ఆరోపించారు. ఆమె ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించకపోతే నాకు న్యాయం జరిగేలా లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తల్లికి న్యాయం చేయకపోతే మరింత తీవ్ర చర్యలు తీసుకుంటానని హెచ్చరించాడు.

పోలీసుల సమయస్పూర్తితో తప్పిన పెద్ద ప్రమాదం

స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడికావాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని మల్యాల పోలీసులు తెలిపారు.

# ఆవిష్కరణలతోనే ఆరోగ్య రంగం ప్రగతి సాధ్యం



ఐఐఎం లక్నో ప్రొఫెసర్ డా. ఎస్. వెంకటరామయ్య

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, నవంబర్ 6: ఆరోగ్య రంగం వేగంగా మారిపోతున్న ఈ యుగంలో, ఆవిష్కరణలతో కూడిన సమర్థవంతమైన నిర్వహణే విజయానికి మార్గమని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) లక్నో ప్రొఫెసర్ డా. ఎస్. వెంకటరామయ్య అన్నారు. ఆపోలో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం "ఆరోగ్య నిర్వహణలో ఆవిష్కరణలు" అన్న అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉపన్యాసంలో ఆయన విద్యార్థులకు మార్గదర్శక సూచనలు ఇచ్చారు.

డా. వెంకటరామయ్య ఉపన్యాసం విద్యార్థుల్లో కొత్త ఆలోచనలకు దారితీసింది. హెల్త్‌కేర్ రంగం భవిష్యత్తు పూర్తిగా ఇన్నోవేషన్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ సమన్వయంపై ఆధారపడి ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు. రోగి కేంద్రిత సేవలు, డేటా ఆధారిత నిర్ణయాలు, డిజిటల్ హెల్త్ మోడల్స్ ద్వారా భారతీయ ఆరోగ్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ డా. రామయ్య ఇతుమల్ల సమన్వయంతో, ఎంబీఏ హాస్పిటల్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని, ప్రొఫెసర్ వెంకటరామయ్యతో హెల్త్‌కేర్ ఇన్నోవేషన్స్, మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్, కెరీర్ అవకాశాలపై చర్చించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థుల్లో విశ్లేషణాత్మక దృష్టి, ప్రాక్టికల్ అవగాహన, మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించింది.

## యుకె ప్రొఫెసర్ ఆన్‌లైన్ ఉపన్యాసం

"సాహిత్యంలోని రహస్య సంకేతాలను కృత్రిమ మేధస్సు విప్పగలదా?" ఈ ఆలోచన చుట్టూ యూనివర్సిటీ ఆఫ్ లీసెస్టర్ (యూకే) ప్రొఫెసర్లు, ది అపోలో విద్యార్థుల మధ్య ఆసక్తికరమైన చర్చ జరిగింది. యూనివర్సిటీ ఆఫ్ లీసెస్టర్ (యూకే)కు చెందిన ప్రముఖ అకాడమిషియన్ ప్రొఫెసర్ హుయ్యూయ్ జో గురువారం బి.ఇంగ్ %-% కంప్యూటర్ సైన్స్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు "మెషీన్లు డికెన్స్ కోడ్‌ను విప్పగలవా?" అనే అంశంపై వర్చువల్ అతిథి ఉపన్యాసం ఇచ్చారు. సాంకేతిక విజ్ఞానం, సాహిత్యం, భాషా శాస్త్రం కలయికలో కొత్త ఆవిష్కరణలు ఎలా పుడతాయో ఆయన ఆసక్తికరంగా వివరించారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో విశేష పరిశోధన అనుభవం కలిగిన ప్రొఫెసర్ హుయ్యూయ్ జో తన ఉపన్యాసంలో ప్రపంచ ప్రసిద్ధ నవలా రచయిత చార్లెస్ డికెన్స్ వాడిన షార్ట్‌హ్యాండ్ కోడ్‌ల వెనుక దాగి ఉన్న సాహిత్య, సాంకేతిక విశేషాలను ఆసక్తికరంగా వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వివేకానందన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఉపన్యాసం ముగిసిన అనంతరం విద్యార్థులు ప్రొఫెసర్ జోతో నేరుగా చర్చించి, సాహిత్య పరిశోధనల్లో కృత్రిమ మేధస్సు వినియోగంపై పలు ప్రశ్నలు అడిగి విలువైన అవగాహనను పొందారు.

# జిల్లాస్థాయి క్విజ్ కీ ఎన్నికైన పెద్దపులి నాగారం హై స్కూల్ విద్యార్థులు

## మహేశ్వరం మండల కేంద్రంలో పలు పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, పోటీలు



**నేటిసాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో పలు పాఠశాలల్లో.. టిఎస్ఏటి మరియు టిజిహెచ్ఎంఎ వారి ఆధ్వర్యంలో క్విజ్, మరియు వ్యాసరచన పోటీలకు పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన.. ఎండి ఫయాజ్, జిల్లా స్థాయికి ఎన్నికవ్వడం జరిగింది మరియు మండల్ స్థాయిలో స్రవంతి ఎన్నికవ్వడం జరిగింది విద్యార్థులు జిల్లాస్థాయి మరియు మండల స్థాయి లో ఎన్నికైన సందర్భంగా.. స్కూల్ యజమాన్యం తోపాటు ప్రిన్సిపల్ వెంకటయ్య గౌడ్, మరియు గ్రామస్తులు పెద్దలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

# రుద్రాభిషేకం అన్నాభిషేకం సేవలో పాల్గొన్న ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** కార్తీక మాసంలో గురువారం రోజున ఇక్రిశాట్ మన్మూల్ లోని శివాలయంలో రుద్రాభిషేకం అన్నాభిషేకం పూజలు అభిషేకం నిర్వహించారు స్వామి వారికి అర్చకులు అన్నాభిషేకం తో అలంకరిచారు స్వామి వారికి ఇక్రిశాట్ లో నేటితో 12 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా దిలీప్ గౌడ్ సతీమణి దీపిక కూతురు రాహిత్య గౌడ్ పూజలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ మరియు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టెన్ ఫోర్డ్ బ్లేడ్ వారి సతీమణి లిండా స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చకులు సిద్దేశ్వర శర్మ, విశ్వనాథం, వీరయ్య పంతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇక్రిశాట్ ఉద్యోగస్తులు విదేశీయులు ప్రముఖులు పాల్గొన్నారు.

# నెత్తకుప్పం యువకులచే గేరిగ గుండు పై వైభవంగా కార్తీకదీపం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలోని నెత్త కుప్పం సమీపంలోని అటవీ ప్రాంతంలో వెలిసిన గిరిగ గుండు పై నెత్తకుప్పం యువకులచే బుధవారం అర్ధరాత్రి రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు నెత్త కుప్పం గ్రామానికి చెందిన జెడిజగన్ యువతతో కలిసి కారు చీకట్లో దీపాలు వెలిగించి ఆ వెలుగులో అత్యంత వయ ప్రయాసలతో అడవి మార్గంలో సుమారు 6 కిలోమీటర్లు నడిచి వెళ్లి గిరిగ గుండు పై చేరుకున్నారు సాయంత్రం గుండు పై శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దీపాన్ని వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు గుండు పై చేరుకున్న యువతకు టిడిపి జిల్లా కార్యదర్శి జేడీ జగన్ తీర్థ ప్రసాదాలు అందజేశారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
శుక్రవారం
7 నవంబర్ 2025

# ఓలూరు రాయల చెరువు తెగిపోవడంపై ...

**తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆందోళన**

**తక్షణ సహాయక చర్యలకు రూ.20 లక్షల ఎంపీ నిధులు విడుదల**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలు నీటిమునిగాయి. ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన తిరుపతి ఎంపీ. ప్రస్తుతం పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు డిల్లీలో ఉన్న ఎంపీ వెంటనే స్పందించారు. తిరుపతి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు కలెక్టర్‌కి తగిన సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. స్థానిక ఆర్డీవోతో కూడా మాట్లాడిన ఎంపీ, తక్షణ సహాయక చర్యలకు గాను ఎంపీ నిధుల నుండి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు వెంటనే స్పందించి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. గ్రామాల్లో తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందేలా చూడాలని సూచించారు. నీటిమునిగిన ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు తీసుకుని అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ విపత్తు కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు భయపడకుండా అధికారుల సూచనలు పాటిస్తూ సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయం అందించేలా ఎంపీ గురుమూర్తి చర్యలు తీసుకుంటున్నారు.

# రాయల చెరువు పరిశీలించిన ఎం ఎల్ ఎ, జిల్లా కలెక్టర్ ..


**అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటాం జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) కేవిబీ పురం, నవంబర్ 6 :** కె వి బి పురం మండలం పాతపాలెం వద్ద గల ఓలూరు రాయల చెరువుకు గండి పడి ముంపుకు గురైన ప్రాంతాలను సత్యవేడు ఎం ఎల్ ఎ ఆదిమూలంతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించారు. గురువారం సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలను సత్యవేడు ఎం ఎల్ ఎ ఆదిమూలం, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ. భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాతపాలెం వద్ద గల ఓలూరు రాయల చెరువుకు గండి పడి ముంపుకు గురికావడం చాలా బాదాకరమన్నారు. గ్రామాల్లో తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీటిమునిగిన ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు తీసుకుని అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇక్కడిపరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నేటిసాక్షి, నల్లగొండ :** వర్షాలు తగ్గినందున నేపద్యంలో ధాన్యాన్ని 17% తేమ వచ్చే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులు ఆరబెట్టినా ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఇందుకుగాను అవసరమైన లారీలు, హమాలీలు, కాంటాలు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని నిర్వాహకులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు

- **డ్రైవర్ అన్నలు మీకు నమస్కరించి చెబుతున్నాను ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు. (కలబండి.అంకన్న మాలమహానాడు రాయలసీమ అధ్యక్షుడు**
- **మద్యం సేవించి, ఓవర్ స్పీడ్ తో, నిదుర మబ్బులో వాహనాలు నడపవద్దు:- కలబండి.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు)**



**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 06 :** పాములపాడు లోని, సేవా భారతి (వైఆర్డిఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-కలబండి.అంకన్న దేశంలోని, ఆంధ్ర,తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో వాహనాలు నడిపే డ్రైవర్ అన్నలందరికీ నమస్కరించి చెప్తున్నాను ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం మాడవద్దు, మద్యం సేవించి, ఓవర్ స్పీడుతో, నిదుర మబ్బులో ఆ జాగ్రత్తగా వాహనాలు నడపవద్దన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-కలబండి.అంకన్న మాట్లాడుతూ డ్రైవరన్నలు మీ కష్టాలు మాకు తెలుసు కానీ, మితిమీరిన వేగం, భాద్యత లేకుండా తాగి నడపడం, నిద్రమత్తులో ఏదో రేసుల్లో పాల్గొనే వాళ్లకు వరల్డ్ కప్పు, గోల్డ్ మెడల్ ఇచ్చేటట్టు మీరు పోటీలు పడి మరీ అతి ఉత్సాహంతో, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం వలన ముఖ్యంగా మొన్న కర్నూలు లో, ఈరోజు చేవెళ్ళలో అంతకు ముందు నెల్లూరు సంగం దగ్గర కంకర టిప్పర్ యాక్సిడెంట్ లలో, ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఎన్ని కుటుంబాలను కకలా వికలం అయి-్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ డ్రైవరన్న( ఏ టైర్ బ్లాస్టో, లేక ఏ సాంకేతిక లోపమో వల్ల ఐతే దేవుడు అక్కడి దాకా రాసి పెట్టి ఉన్నాడులే అనుకోవడం సహజం అన్నారు. కానీ ఈ దుర్ఘటనలలో మీ నిర్లక్ష్యం, మీ అబద్రత, మీ అత్యుత్సహం (బలే తోలా వయ్యా, బలే తిప్పవయ్యా, బలే తొందరగా తీసుకోపోయావయ్య అనే పొగడ్తల కోసం) ఓ డ్రైవరన్నలు మొన్న ఆ బస్సు, ఈరోజు ఈ బస్సు అందులోని ప్రయాణికులు, వారి కుటుంబాలు ఆలోచిస్తే గుండె బరువెక్కి పోతుందన్నారు. నా రెండు చేతులు జోడించి కాదు, కాదు అందరి చేతులు జోడించి బతిమాలుతున్నాం జాగ్రత్త డ్రైవరన్నలు మీరు, మీ కుటుంబాలు, మేము మా కుటుంబాలు కూడా బాగుండాలంటే అది మీ చేతులలో ఉందన్నారు. డియర్ యూత్, డ్రైవర్లు దయచేసి తాగి డ్రైవ్ చెయ్యొద్దు అన్నారు. మొన్న చూడు ఆ అబ్బాయి తాగడం వలన తన ప్రాణమే కాదు ఇతరుల ప్రాణాలు పోవడంలో కూడా కారకుడు అయ్యాడన్నారు. దయచేసి మనకే కాదు, ఇతరులకు ఆని కలగకుండా, ఇబ్బంది కలుగకుండా ఉందాం అన్నారు. ఐతే అయ్యింది లేటే కదా నిదానంగా, జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. కానీ మన పేరుకి ముందు "లేట్ " పలానా లేట్ పలానా అని వచ్చేకంటే మహా అంటే తిడతారు, లేదంటే కొడతారు మరీ లేదంటే శాలరీ కట్ చేస్తారు అంతేగాని ప్రాణం తియ్యరు కదా అన్నారు. మన ప్రాణం దేవుడి చేతిలో ఉంది అది ఆయన తీసుకునే వరకు వేయిట్ చేద్దాం అని అన్నారు. ఏ విధంగా అయినా కూడా ప్రయాణికుల ప్రాణాలు గాని, మన ప్రాణం గాని మన చేతుల్లో ఎట్టి పరిస్థితిల్లో పోకూడదు కాబట్టి మీకు చేతులు జోడించి, నమస్కరించి చెబుతున్నాను జాగ్రత్తగా డ్రైవింగ్ చేయండి అన్నారు.

# రోడ్డుల పునర్నిర్మాణం కోసం వికారాబాద్‌లో నిరసన ర్యాలీ

- **చెవెళ్ల దుర్ఘటనకు శ్రద్ధాంజలి.**
- **సకలజనుల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల భారీ నిరసన ర్యాలీ...**



నేటి సాక్షి వికారాబాద్ : మిర్జాగూడ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా, రోడ్డుల పునర్నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, వైద్యులు, ఉపాధ్యాయ సంఘాలు , పెదింటి శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, డా,, శ్రీకాంత్ ఐ ఎం ఓ జనరల్ సెక్రటరీ, భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సినిమాక్స్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు ు "ప్రమాద రహిత రహదారులు కావాలి", "ప్రాణాలకు విలువ ఇవ్వాలి" వంటి నినాదాలతో జిల్లా అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు ప్రతిరోజూ రోడ్లమీద పోతున్నా, ప్రభుత్వాలు మాత్రం మౌనం వీడడం లేదని పాల్గొన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల పునర్నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించకపోతే, మరింత పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

**రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా కు డిమాండ్**

ప్రభుత్వంలో జవాబుదారీతనాన్ని తీసుకురావాలి అంటే ప్రతిరోజు లక్షలమంది రోడ్డు ప్రయాణంలో సురక్షితంగా ఉండాలంటే రోడ్ల నిర్మాణము నిరంతర పర్యవేక్షణ ఆర్టిఓ అధికారుల నిర్లక్ష్యము ఆర్టీసీ డిపార్ట్మెంట్లో నిర్లక్ష్యము తగ్గాలంటే గత పది సంవత్సరాల లో చేవెళ్ల వికారాబాద్ ప్రాంతానికి ప్రజాప్రతినిధులు చేసిన ద్రోహానికి ప్రభుత్వంలో ముమ్ముందు జవాబుదారీతనాన్ని పెంచడానికి మిర్జాగూడ దుర్ఘటన కు న్యాయం చేయాలంటే రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా కూడా కనీస వస్తలెటువంటి రోడ్ల విషయంలో ప్రభుత్వాన్ని సమ్మెల ద్వారా నిరసనల ద్వారా మేల్కొల్పవలసి వస్తుందంటే ప్రస్తుత పాలకులు ఎంత నిర్లక్ష్యంగా మరియు ప్రజా సంక్షేమము పట్ల చిత్తశుద్ధి లేని వారనీ అర్థమవుతుంది. సామాన్య ప్రజలు ప్రయాణించే బస్సులో సంఖ్య బస్సుల భద్రత నిరంతరము నేత్రుడుతున్న రోడ్ల యాక్సిడెంట్ల విషయంలో కఠినమైన నిబంధనలు విధించి ప్రతి పౌరుడు బాధ్యతగా మెలిగేటట్లు విలువైన ప్రాణాలని కాపాడే విధంగా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేయాలని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. వీరిలో దాదాపు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. మరి నేను ఒక డాక్టర్‌గా చెప్తున్నాను, ఒక ప్రాణాన్ని కాపాడడానికి మనం ఎంత కష్టపడతాము. ఒక చిన్న జ్వరం వచ్చినా, పంటికి నొప్పి వచ్చినా, కంటికి నొప్పి వచ్చినా, మరి విలువైన ప్రాణాలు ఎలాంటి రోగం లేని వాళ్ళు, మరి రోడ్ల పైన ఏదో చిన్న పని కోసం బయటికి వెళ్తూ స్కూటర్ పైన, ఆటోలో, బస్సులో మరి విద్యార్థులు స్కూల్‌కి వెళ్తూ, కాలేజీకి వెళ్తూ మరి రోజే రోడ్ల పైన యాక్సిడెంట్లలో చనిపోతున్నారు. మరి దాదాపు ఒక్క సంవత్సరంలో తెలంగాణలోనే 6,000 మంది చనిపోతా ఉన్నారు. దాదాపు 20,000 యాక్సిడెంట్లు జరుగుతా ఉన్నాయి. బ్యాక్ పెయిన్ అని, వర్సెస్ నెక్ పెయిన్ అని, స్పైనల్ ప్రాబ్లమ్స్ అని మరి వాళ్ళ విలువైన సమయాన్ని, విలువైన డబ్బుని మరి హాస్పిటల్లో తగిలిస్తూ, అనారోగ్యంతో పడి ఉండి కుటుంబానికి భారమై ఈ యాక్సిడెంట్ లో ఎవరైతే దెబ్బతిని బతుకుతున్నారో, మరి ఇలాంటి వ్యవస్థకు కారణం ఎవరు? మీరందరూ కూడా రోడ్ల మీదకి వస్తారు రోజు. మీ ప్రాణాలు రిస్క్‌లో ఉన్నాయి. పాండుర్ నుంచి అప్పాయింట్‌మెంట్ వచ్చే వారికి ఏడు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. మీకందరికీ తెలుసా? మీకేమైనా యాక్సిడెంట్ అయితే, మీకు హెూబీ రంధం పరిస్థితి ఉంటే, మీకు వెంటిలేటర్ ఫెసిలిటీ లేదు. పాండుర్లో లేదు, వికారాబాద్లో లేదు, చేర్యాల లేదు, మైనార్లలో లేదు. మరి మీ ప్రాణాలకు భద్రత ఏది? కాబట్టి సురక్షితమైన రోడ్లే మనకు కావాలి. సో నేను ఏం కోరుతున్నానంటే, అకౌంటబిలిటీ రావాలి. ఈ రోజు పోయిన ప్రాణాల్ని నేను తేలేను, మీరు తేలేరు, ప్రభుత్వం తేలేదు. కానీ ముందు ముందు ఎవరైతే రోజు రోడ్ల మీదకి వస్తున్నారో, మరి ఈ ప్రజలకి భద్రత ఉండాలి. మరి వీళు ్ళ సేఫ్‌గా ఉండాలంటే ప్రభుత్వంలో అకౌంటబిలిటీ ఉండాలి, డ్రైవర్లలో అకౌంటబిలిటీ ఉండాలి, ఆఫీసర్లలో అకౌంటబిలిటీ ఉండాలి. ప్రభుత్వంలో అకౌంటబిలిటీ ఉండాలంటే మనం ఎవరినో ఒకరిని బాధ్యుల్ని చేయాలి. కచ్చితంగా ఈ రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా చేయాలి. అప్పుడే కనీసము ప్రభుత్వంలో ఒక భయమనేది ఏర్పడుతుంది. ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేయాలి. ఇప్పుడున్న రవాణా మంత్రిని సాక్ చేయాలి (పని నుండి తొలగించాలి). ఆయన్ని డిస్మిస్ చేయాలి. అప్పుడే ఈ సంఘటనకి కనీసం కొంచమైనా న్యాయం జరుగుతుంది. అండ్ ముందు ముందు ఎవరైతే రోజు వేలలో, కోట్ల లక్షల్లో రోడ్ల మీదకి వస్తున్నారో వాళ్ళందరి ప్రాణాలకి మనకి కొంచెమైనా భరోసా కలుగుతుందని చెప్పేసి డిమాండ్ చేస్తా ఉన్నాము. ఈ ఉద్యమాన్ని విద్యార్థులు మరి కళాశాల సకల జనులు మరి సమ్మెలాగా ముందు తీసుకెళ్లి వికారాబాద్ జిల్లాలోని ప్రతి రోడ్డు కూడా మరి మర్మత్తులై రిపేర్ అయ్యేంత వరకు కూడా ఈ ఉద్యమం కొనసాగుతుందని చెప్పేసి నేను తెలియజేస్తున్నాను. మరి రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా మీరు మీరందరూ కూడా ముందుకు రావాలి, రాజకీయాలు పక్కన పెట్టి, మరి అవసరమైతే ఇక్కడ ఎవరైతే ఎమ్మెల్యేలు ఉన్నారో, ఎంపీలు ఉన్నారో, మంత్రులు ఉన్నారో మీరు రాజీనామా చేయాలి.

ప్రభుత్వం గనుక ఫండ్స్ అలకేట్ చేయకపోతే, మీరు ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలి. ఒత్తిడి తీసుకురావడానికి అవసరమైతే మీరు రాజీనామా చేయాలి. ప్రజల పక్షాన ఉండి మీరు పోరాడాలని చెప్పేసి నేను డిమాండ్ చేస్తా ఉన్నానని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సకలజనుల ఆధ్వర్యంలో రేపటి నుంచి రోడ్ల నిర్మాణం పట్ల తీసుకోవలసిన కార్యక్రమాలను ప్రణాళిక చేసి ప్రకటిస్తామని నిర్వాహకులు చెప్పారు. మన్నెగూడ అప్పా జంక్షన్ రోడ్డు నిర్మాణము పూర్తి అయ్యేంతవరకు జిల్లాలోని అన్ని రోడ్లు బాగుపడే అంతవరకు ప్రజా ఉద్యమము నిరంతరంగా కొనసాగుతుందని దీనిని అడ్డుకుంటే తగిన ప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు.

# మిల్లులు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి

- **సబ్ కలెక్టర్ కు వినతి అందజేసిన గూడూరు గ్రామస్తులు**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మండల పరిధిలోని గూడూరు గ్రామ పరిధిలో గల రైస్ మిల్లులు, ఇటుక బట్టీల కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని గూడూరు గ్రామస్తులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ పరిధిలోని రైస్ మిల్లుల పొగదారా గ్రామంలోని ఇండ్లలోకి విపరీతంగా పడుతుందని, రైస్ మిల్లులో బాయిల్డ్ చేసిన నీరును రీసైక్లింగ్ చేయకుండా రోడ్డు వెంబడి వదిలి వేస్తున్నారని, దీంతో గ్రామం మొత్తానికి విపరీతమైన దుర్వాసన వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అద్దంకి నార్కెట్ పల్లి హైవేకు ఇటుక బట్టీల నుండి విపరీతమైన బూడిద వస్తుందని, వాహనదారులకు, పాదచారుల కళ్ళలో పడి కంటి జబ్బులు వస్తున్నాయని, ఈ హైవేపై రైస్ మిల్లుల సమీపంలో ఈ బూడిద వల్ల యాక్సిడెంట్లు, అంగవైకల్యం, మరణాలు సంభవిస్తున్నాయని, వెంటనే మిల్లుల ఇటుక బట్టీల కాలుష్య నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలందరూ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు.



వినతిపత్రం అందజేసిన వారిలో బొంగరాల మట్టయ్య, మూగల సైదులు యాదవ్, నూకపంగా కాశయ్య తదితరులు పాల్గొన్నారు.